నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

ఆదివారం 10 డిసెంబర్ 2023 | SUNDAY, DECEMBER 10, 2023 | SURYAPET | పేజీలు PAGES : 8






ఉత్తమ్‌కు సివిల్ సప్లయ్, నీటిపారుదల శాఖలు

కోమటిరెడ్డికి ఆర్అండ్‌బీ, సినిమాటోగ్రఫీ

ముందుగా ప్రచారంలో ఉన్న శాఖలు ముఖ్యమంత్రి వద్దనే..

ఆశించిన స్థానాలు కాకుండా ఇతర శాఖలు

నేడు బాధ్యతలు స్వీకరించనున్న కోమటిరెడ్డి

అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం పూర్తి

# అనుకున్నదొకటి ఇచ్చిందొకటి

## మంత్రులకు శాఖలు కేటాయింపు

ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి ఇద్దరు మంత్రులు ప్రాతినిథ్యం వహిస్తున్న విషయం తెలిసిందే. శనివారం వారికి శాఖల కేటాయింపు జరిగింది. హుజూర్‌నగర్ నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి పౌరసరఫరాల, నీటిపారుదల శాఖలను కేటాయించారు. నల్లగొండ నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి రహదారులు, భవనాల శాఖను కేటాయించారు. వాస్తవంగా వీరిద్దరిలో ఒకరికి హోంశాఖ, మరొకరికి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ వస్తుందని ముందస్తు ప్రచారం జరిగింది. కానీ.. వారు ఆశించిన శాఖలు కాకుండా ఇతర శాఖలు కేటాయించడం చర్చనీయాంశంగా మారింది. ఆదివారం ఉదయం 9గంటలకు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆర్ అండ్ బీ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. కాగా, జిల్లా నుంచి ఎమ్మెల్యేలుగా గెలుపొందిన 12 మంది శనివారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు.

– నల్లగొండ ప్రతినిధి, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ)

వివరాలు 8లో..



నల్లగొండలో బస్సులో ఉచితంగా ప్రయాణిస్తూ ఫ్రీ టికెట్ చూపుతున్న మహిళలు

## ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఫ్రీ జర్నీ

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రారంభించిన అధికారులు

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం అమల్లోకి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అధికారులు శనివారం మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పథకం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. మధ్యాహ్నం నుంచి పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించారు.

3లో..



## జగదీశ్‌రెడ్డి అనే నేను..

అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే గుంటకండ్ల

సూర్యాపేట నుంచి హ్యాట్రిక్ విజయం సాధించిన మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. తెలంగాణ రాష్ట్ర మూడో శాసనసభ శనివారం కొలువుదీరగా.. తొలి సమావేశంలో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. జగదీశ్‌రెడ్డి తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు.

– సూర్యాపేట, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ)

## జిల్లాలో మరో ఉప ఎన్నిక

ఎమ్మెల్సీ పదవికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి రాజీనామా

ఆరు నెలల్లోపు ఎన్నికలు నిర్వహించే అవకాశం

నల్లగొండ ప్రతినిధి, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ) : నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల శాసనమండలి స్థానానికి త్వరలో ఉప ఎన్నిక రానున్నది. ఇప్పటి వరకు ఈ స్థానానికి ప్రాతినిథ్యం వహిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదివారం తన పదవికి రాజీనామా చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన జనగామ స్థానం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన విషయం తెలిసిందే. దాంతో తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడం తప్పని సరైంది. ఎన్నికల సంఘం

మిగతా 2లో..



వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు

## రాజాపేటలో రాష్ట్రస్థాయి క్రీడలు

అట్టహాసంగా ప్రారంభమైన పోటీలు

8జోన్ల నుంచి 1,171 మంది గురుకుల విద్యార్థుల హాజరు

8లో..



## చికెన్ ధర మస్తు అగ్గువ



చికెన్ రేటు చీఫ్ అయ్యింది. కోడి మాంసం ధరలు రోజు రోజుకూ తగ్గుతూ వస్తున్నాయి. రెండు నెలల క్రితంతో పోలిస్తే సుమారు 70శాతం ధరలు పడిపోయాయి. ఎన్నికలు ముగియడం, కార్తిక మాసం, అయ్యప్ప, భవానీ, శివ మాలధారణలతో మాంసం అమ్మకాలు తగ్గిపోయాయి. ఫలితంగా ధరలు పడిపోయాయి. ప్రస్తుతం భువనగిరిలో కిలో డ్రెస్సడ్ రూ.135, స్కిన్ లెస్ రూ.160, లైవ్ 80 రూపాయలకు విక్రయిస్తు న్నారు. రెండు నెలల క్రితం డ్రెస్సడ్ కిలో రూ.240, స్కిన్‌లెస్ రూ.260, బోన్‌లెస్ రూ.480, లైవ్ రూ.140 ఉంది. ఒకానొక సందర్భంలో డ్రెస్సడ్ చికెన్ 300 వరకూ వెళ్లింది. చికెన్ తక్కువ ధరకే దొరుకుతుండ డంతో మాంసం ప్రియులు ఖుషీ అవుతున్నారు. పౌల్ట్రీ వ్యాపారులు మాత్రం నష్టాల పాలవుతున్నారు.

– యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ)

భారీగా పడిపోయిన కోడి మాంసం ధరలు

70శాతం వరకు తగ్గిన రేట్లు

అమ్మకాలపై ప్రభావం.. 40శాతం సేల్స్ డౌన్

మధ్య పేజీల్లో..

కిలో డ్రెస్సడ్ చికెన్ రూ.135, స్కిన్‌లెస్ రూ.160

ఎన్నికలకు ముందు చికెన్ రూ.240, స్కిన్‌లెస్ రూ.260

కార్తిక మాసం, మాలధారణలు, ఎన్నికలు ముగియడంతో తగ్గిన సేల్స్

నష్టాల్లో పౌల్ట్రీ వ్యాపారులు